క్లుప్తంగా

ఆర్థిక సాయం అందజేత



పిట్లం(జుక్కల్): చిల్లర్గి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కుమ్మరి పండరి గత వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం బాధిత కుటుంబీకులకు రూ.86,500 నగదును పీఆర్‌టీయూ సంఘం సభ్యులు అందజేశారు. అదే విధంగా పీఆర్‌టీయూ సంఘం ఇన్సూరెన్స్ రూ.లక్ష నగదును అందించారు. పీఆర్‌టీయూ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్, మండల అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి బన్సీలాల్, తదితరులు పాల్గొన్నారు.

దాతలకు సన్మానం



భిక్కనూరు: తిప్పాపూర్‌లోని వేంకటేశ్వరాలయ అభివృద్ధికి ఆదివారం విరాళం అందజేసిన ఇద్దరు దాతలను సన్మానించారు. గ్రామానికి చెందిన ఏనుగు చంద్రారెడ్డి రూ.18 వేల 116, ఏనుగు రాంరెడ్డి రూ.15వేల 116లను ఆలయం అభివృద్ధికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. ఆలయ పాలక మండలి చైర్మన్ తాటిపల్లి సిద్దరాములు, ఎంపీటీసీల మండల ఫోరం చైర్మన్ ద్యావర సాయిరెడ్డి, సర్పంచ్ స్వామి, విండో చైర్మన్ ఏనుగు వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



కామారెడ్డి క్రైం: బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండి ఇటీవల జరిగిన ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు మంజూరైన పార్టీ బీమా చెక్కులను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కామారెడ్డిలోని ఆయన నివాసంలో ఆదివారం పంపిణీ చేశారు. మొత్తం ఆరుగురు కార్యకర్తలు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు ఒక్కొక్కరికీ రూ.2 లక్షల చొప్పున బీమా మొత్తం మంజూరైందని ప్రభుత్వ విప్ తెలిపారు.

అభినందనీయం



కామారెడ్డి అర్బన్: స్వచ్ఛంద సంస్థలు సమాచార హక్కుపై చైతన్యం కల్పించడం అభినందనీయమని మైనారిటీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కే.వీణ అన్నారు. సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వీణను సన్మానించారు. ఈ సందర్భంగా వీణ మాట్లాడుతూ..తాను కామారెడ్డిలో సీఎస్‌ఐ జీవనీకేతన్‌లో పదవ తరగతి వరకు చదువుకున్నానని, ముస్ముందు ఇక్కడ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. సహ చట్టంపై స్వచ్ఛంద సంస్థల కృషి ప్రశంసనీయమన్నారు. స.హ. చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ.సలీం, జిల్లా అధ్యక్షుడు శివపూజ లింబయ్య, ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



పిట్లం(జుక్కల్): గొద్మెగాంకు చెందిన భాగయ్య నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. భాగయ్య ఆరేళ్లుగా గ్రామానికి చెందిన వందల మంది నిరుపేదలకు ఉచితంగా బట్టలు పంపిణీ చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివారం గొద్మెగాంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగయ్య దసరా పండుగను పురస్కరించుకొని నిరుపేదలకు బట్టలను పంపిణీ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



బాన్సువాడ: దసరా పండుగను పురస్కరించుకుని రామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగరాజు పలువురు పేదలకు పండుగ దుస్తులు పంపిణీ చేశారు. గత మూడేళ్లుగా దసరా పండుగకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదవారు కూడా పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నదే తన ఉద్దేశమన్నారు. భార్య సంధ్య, కుమారుడు మోక్షిత్ ఉన్నారు.

పోయిరావమ్మా బతుకమ్మ



కామారెడ్డి జిల్లా కేంద్రంలో..



నల్లమడుగులో బతుకమ్మ ఎత్తుకున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్



రామేశ్వర్‌పల్లిలో.. ఎంపీటీసీ చంద్రకాంత్‌రెడ్డి



క్యాసంపల్లిలో..



తాడ్వాయి మండల కేంద్రంలో..



మాచారెడ్డి చౌరస్తాలో..

జిల్లాలో సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ప్రధాన కూడళ్లలో ఉంచి ఆడిపాడారు. అనంతరం డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా బతుకమ్మలను తీసుకెళ్లి కుంటలు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



భిక్కనూరులో..



పెద్దకొడప్‌గల్‌లో..



పిట్లంలో..



కామారెడ్డి పట్టణంలో..



లింగంపేటలో..



పిట్లంలో వీక్షిస్తున్న ఎమ్మెల్యే సింధే





కామారెడ్డి కాశీవిశ్వనాథేశ్వరస్వామి ఆలయంలో..



బోర్లంలో ..



శెట్పల్లిసంగారెడ్డిలో..



గాంధారిలో..



దోమకొండలో..



ఎల్లారెడ్డి టీచర్స్ కాలనీలో ..



ఎల్లారెడ్డిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మను పేర్చుతున్న కుటుంబ సభ్యులు



కామారెడ్డి వీక్లీ మార్కెట్లో..



తున్కిపల్లిలో బతుకమ్మ సంబరాల్లో మహిళలు

మహిళలకు పండ్లు, నీళ్ల పంపిణీ



పిట్లం(జెకెఎల్): సద్దుల బతుకమ్మ పండగలో పాల్గొన్న మహిళలకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు పత్తి సంతోష్ గుప్తా, ఆర్య వైశ్య మండల అధ్యక్షుడు బొడ్ల రాజు గుప్తాలు నీళ్లు, పండ్లు పంపిణీ చేశారు. వాటర్ బాటిళ్లు, పండ్లు, చాక్లెట్లు ఎమ్మెల్యే సింధే చేతుల మీదుగా అందించారు.



కామారెడ్డిలో..

సౌత్ కొరియాలో.. సంబురాలు



భిక్కనూరు: బతుకమ్మ, దసరా సంబురాలు సౌత్ కొరియాలోని తెలుగు వారు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్ కొరియా(టాస్క్) ఆధ్వర్యంలో సౌత్ కొరియా రాజధాని అయిన సియోల్ పట్టణంలో బతుకమ్మ, దసరా సంబురాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో భిక్కనూరు, నిజామాబాద్, హైదరాబాద్, గుంటూరు, విశాఖపట్నం, నర్సరావుపేటలకు చెందిన తెలుగు కుటుంబాల వారు పాల్గొన్నారు.



బతుకమ్మతో మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి



పెద్ద తడ్గూర్‌లో..



కామారెడ్డి జిల్లా కేంద్రంలో..

ఎమ్మెల్యే హన్మంత్ సింధేకు నిరసన సెగ

బిచ్కుంద(జుక్కల్): పెద్దదేవాడలో ఆదివారం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే హన్మంత్ సింధేకు నిరసన సెగ తగిలింది. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి లేదు, చదువుకున్న పీజీ, డిగ్రీ నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు, కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయలేదని దళిత యువకులు కొందరు ప్లకార్డులతో రోడ్డుపైకి వచ్చి నిరసన తెలియజేశారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నిరసనకారుల మధ్య కొంతసేపు వాగ్వివాదం జరిగింది. గ్రామానికి వస్తున్న ఎమ్మెల్యేకు మా సమస్యలు వివరిస్తాము.. రోడ్డుపై నుంచి జరిగేది లేదని పట్టుబట్టారు. ఆగ్రహానికి గురైన కార్యకర్తలు నిరసనకారులపై దాడికి యత్నించారు. పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను సముదాయించడంతో శాంతించారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని దళితులు డిమాండ్ చేశారు.



నిరసనకారులను సముదాయిస్తున్న ఎస్సై మురళి

దొడ్డి కొమురయ్య ఇతివృత్తంగా చలన చిత్రం



చిత్ర నిర్మాణ కమిటీ సభ్యులతో బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కామారెడ్డి అర్బన్: భూమి, భుక్తి, తెలంగాణ విముక్తి కోసం నైజాంకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటంలో మొదటగా అమరుడైన దొడ్డి కొమురయ్య ఇతి వృత్తంగా నిర్మించే చలన చిత్ర నిర్మాణ కమిటీ సమావేశం ఆదివారం కామారెడ్డి సాందీపని కళాశాలలో జరిగింది. చిత్ర దర్శకుడు ఎం.సేనాపతి, ప్రతినిధి షేక్ సిద్ద సాహెబ్‌లు దొడ్డి కొమురయ్య చరిత్ర, చిత్రనిర్మాణంపై అవగాహన కల్పించారు. కొమురయ్య జీవిత చరిత్రను సినిమాగా తీసుకురావడం ద్వారా మహోన్నత వ్యక్తికి నివాళి అవుతుందన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, మర్కంటి భూమయ్య, కొత్తపల్లి మల్లయ్య, అంబల్ల సాయి నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా తనిఖీలు



బాన్సువాడ రూరల్: ఎన్నికల నేపథ్యంలో బాన్సువాడ పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. మండల కేంద్రంలోని తాడ్కోల్ చౌరస్తా, బీర్కూర్ చౌరస్తా, కొయ్యగుట్ట చౌరస్తాలో ఆదివారం సీఐ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి డబ్బులు తరలిస్తే పోలీసులు స్వాధీనం చేసుకుంటారని, ప్రజలు గమనించాలన్నారు.

బగళాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలోని బగలాముఖి అమ్మవారి పీఠంలో అమ్మవారి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆశ్వయుజ మాసం అష్టమి తిథిని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. క్రాంతి, రేవంత్, సతీష్, శ్రీకాంత్, వేణు, విఠల్ తదితరులున్నారు.

అంతరిస్తున్న కలకు జీవం



నస్రుల్లాబాద్(బాన్సువాడ): టీవీలు, సెల్‌ఫోన్లు పెరిగిపోతుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో నాటక రంగం దాదాపు అంతరించి పోతోంది. ఈ తరుణంలో నస్రుల్లాబాద్ గ్రామ యువకులు నాటకం నేర్చుకుని మూడు రోజుల పాటు ప్రదర్శించారు. నల్ల పోచమ్మ దేవి నాటకం ప్రదర్శన శనివారం అర్ధ రాత్రి ముగిసింది. ముగింపు వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు. నాటకానికి నస్రుల్లాబాద్ వేదికగా మారడంతో సంతోషం వ్యక్తం చేశారు.

నేడు ఆకునూరి దేవయ్య సాంస్కృతిక కార్యక్రమం

రామారెడ్డి (ఎల్లారెడ్డి): ప్రముఖ రచయిత, గాయకులు ఆకునూరి దేవయ్య కళాబృందంతో నేడు దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని గీత గ్రామంలో ప్రత్యేక కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గిద్దె సర్పంచ్ రామ్ రెడ్డి మాట్లాడుతూ..చైతన్య యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో రాత్రి 8 గంటల 30 నిమిషాల నుంచి గిద్దె ప్రైమరీ స్కూలు వేదికగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలనివెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

కన్యకాపరమేశ్వరి అమ్మవారి పల్లకీ సేవ

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం రాత్రి పల్లకీ సేవ నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పట్టణంలోని వైశ్యభవన్ నుంచి గాంధీచౌక్ మీదుగా ముత్యాల పోచమ్మ ఆలయం వరకు పల్లకిలో ఊరేగించారు. వైశ్య సంఘం అధ్యక్షుడు ముత్యపు సుదర్శన్, విఠల్, సంతోష్, శ్రీనివాస్ తదితరులున్నారు



పల్లకీ సేవ నిర్వహిస్తున్న వైశ్య సంఘం సభ్యులు

గోదారంగనాథ స్వామి ఆలయంలో కార్తీకమాస కార్యక్రమాలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి చాత్తాద శ్రీవైష్ణవ సంఘ సమావేశం ఆదివారం అశోక్‌నగర్‌లోని గోదా రంగనాథ స్వామి ఆలయంలో అధ్యక్షుడు గుమ్మన్న గారి రవి అధ్యక్షతన జరిగింది. వచ్చే కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు శ్రీరామజప లిఖిత ప్రచారకులు కృష్ణానందస్వామి ప్రవచనాలు, సామూహిక శ్రీ విష్ణుసహస్రనామాల కార్యక్రమం నిర్వహించాలని, ఆలయ అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవాలని తీర్మానించారు. గౌరవ అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్, ప్రతినిధులు ఎం.శ్రీనివాస్, రామ్మోహన్, ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'సత్సంగంలో పాల్గొనడం ఆనందంగా ఉంది'

కామారెడ్డి అర్బన్: వారానికి ఒక రోజు నిర్వహించే భగవద్గీత సత్సంగంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, మానసికంగా, శారీరకంగానే కాకుండా ఆధ్యాత్మిక ధోరణి అలవడుతుందని అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) కామారెడ్డి శాఖ ప్రతినిధి వెంకటదాసు అన్నారు. స్థానిక రామారెడ్డి రోడ్డులోని ఇస్కాన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వెంకటదాసు మాట్లాడారు. ప్రతి ఆదివారం సత్సంగం, భజనలు, నృత్యాలు, అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో పి.శ్రీనివాస్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా కొమురం భీమ్ జయంతి

బాన్సువాడ రూరల్: జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన ధీరుడు కొమురం భీం అని ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా నాయకులు గణేష్ అన్నారు. ఆదివారం హన్మాజీపేట్‌లో కొమురం భీం జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కొమురం భీం పోరాటాలను గుర్తు చేసుకున్నారు. గంగాధర్, లింగం పాల్గొన్నారు.

అరుణతారకు టికెట్ ఖరారు.. మిన్నంటిన సంబురాలు

పిట్లంలో బాణసంచా కాలుస్తున్న బీజేపీ నాయకులు

పిట్లం(జుక్కల్): పిట్లం మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. కార్యకర్తలు, నేతలు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము మాట్లాడుతూ.. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అరుణ తారకు టికెట్ ఖరారు కావడం ఆనందంగా ఉందన్నారు. బీజేపీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ రాజ్, మండలాధ్యక్షుడు అభినయ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శివకుమార్ పాల్గొన్నారు.